రైతులకు కరెంట్ కష్టాలుండరాదు-ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: గత ప్రభుత్వంలో లాగా ఇప్పుడు రైతులకు విద్యుత్ కష్టాలతో పంటలు ఎండిపోయే పరిస్థితులు రాకూడదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈగా బదిలీపై వచ్చిన సురేంద్ర, ఈఈ శివరాం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతతో పాటు ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై చర్చించారు. ప్రధానంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల కోసం ఏళ్ల తరబడి రైతులు ఎదురు చూస్తున్నారని, ప్రాధాన్యతవారిగా ట్రాన్స్ ఫార్మర్లు వచ్చేలా చూడాలన్నారు. తోటలకు సరఫరా అయ్యే విద్యుత్తులో లో ఓల్టేజ్ సమస్యను నివారించాలన్నారు. సిబ్బంది కొరతతో రైతులు, ప్రజలు కూడా ఇబ్బందిపడే పరిస్థితి ఉందని... దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని గ్రామాల్లో విద్యుత్ వైర్లు చాలా కిందకు ఉన్నాయని అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వాటిని సరిచేయాలన్నారు. ఈ అంశాలపై క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయండి

విశాలాంధ్ర-పుట్లూరు: అరకటవేములలో చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి సీపీఐ మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్దయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలని.రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నారని రైతులు అప్పులు పాలు కాకుండా పంట పెట్టుబడి సాయం, రైతు భరోసా వెంటనే రైతుల బ్యాంకు అకౌంట్లో వేయాలని అలాగే గ్రామంలోని రైతుల పొలాలకు పోవు దారులన్నీ ఇరువైపులా ముళ్ళ చెట్లు పెరిగి రస్తాలు మూసుకుపోయినాయని వెంటనే ఉపాధి హామీ పథకం కంపచెట్లను తొలగించాలని గ్రామంలో మెయిన్ రోడ్డు నందు సైడ్ కాలువ చిన్నపాటి వర్షం వచ్చిన నీళ్లు సరిగా సైడ్ కాల్వలో పోవడం లేదని గుడి ప్రాంతంలో వర్షపు నీళ్ళు నిలిచి గుడిలోకి వెళుతున్నాయని అందువలన దుర్వాసన కూడా వెదజల్లుతుందని వెంటనే ఈ రోడ్డు ప్రాంతంలో ఉన్న సైడ్ కాలవలు మరమ్మత్తులు నీళ్లు నిలువకుండా వెళ్లే విధంగా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబుళపతి, బాల కొండయ్య,బలరాముడు,ఆదెన్న,ఎర్ర గుండయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాయిదా పడ్డ అంగన్వాడీ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-శింగనమల: తుఫాను హెచ్చరికల నేపథ్య కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడీ ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయని ఐసీడీఎస్ సీడీపీవో ఉమా శంకరమ్మ తెలిపారు.ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ శింగనమల ప్రాజెక్ట్ వ్యాప్తంగా ఖాళీగా వున్న అంగన్వాడీ ఉద్యోగాలకు జరగవలసిన ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయని, బుధవారం (నేడు) జరగవలసిన అంగన్వాడీ ఉద్యోగుల ఇంటర్వ్యూలు శింగనమల ప్రాజెక్టు పరిధిలోని బుక్కరాయసముద్రం. గార్లదిన్నె. శింగనమల మండలాల అంగన్వాడి ఉద్యో గుల ఇంటర్వ్యూలు ఈనెల 23వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు సీడీపీవో ఉమా శంకరమ్మ తెలిపారు.

ఉరవకొండ: అనంత జిల్లాలో ఖాళీ ఏర్పడిన మినీ వర్కర్లతో పాటు ఆ యా పోస్టుల భర్తీకి సంబంధించి బుధవారం (నేడు) జరగాల్సిన రెవెన్యూ డివిజన్ల వారీగా ఇంటర్వ్యూలు ఈనెల 23కు వాయిదా పడినట్లు స్త్రీశిశుసంక్షేమశాఖ ప్రాజెక్టుడైరెక్టర్ శ్రీదేవి తెలిపారు. ఈనెల 23న అనంతపురం, 24న కళ్యాణదుర్గం, 25న గుంతకల్లు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా రెవిన్యూ డివిజన్ కేంద్రాల్లో ఉంటాయని తెలిపారు

పప్పుశనగ విత్తన పంపిణీ ప్రారంభం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహళ్లి మండలంలోని రైతులకు మంగళవారం వ్యవసాయ అధికారి సాయికుమార్ పప్పు శనగ విత్తన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని గోవిందవాడ, దర్గాహొన్నూరు, ఉంతకల్లు గ్రామాల్లో పప్పుశనగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బొమ్మనహాల్ మండలానికి 500 క్వింటాళ్లు ప్రతిపాదించామని 270 మంది రైతులకు 300 క్వింటాలు పప్పు శెనగ విత్తన పంపిణీ జరిగిందని ఏవో సాయికుమార్ తెలిపారు.ఇప్పటివరకు 418 క్వింటాళ్ల విత్తనం కోసం 403 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఏఓ తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు సోమనాథ్ గౌడ్, కేశప్ప ఆర్గనైజింగ్ సెక్రెటరీ లు నాగరాజు, రాతింటి వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఇటుకలపల్లి పోలీసులు పేకాట స్థావరంపై దాడులు చేశారు. సి.ఐ హేమంత్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కందకూరు గ్రామ పొలాల్లో దాడులు నిర్వహించి ఏడుగురు పేకాట రాయుళ్ల ను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.30,190ల నగదు, బైకులు-5, సెల్ ఫోన్లు-7 స్వాధీనం చేసుకున్నారు.

పది నాణెంపై అపోహలు వద్దు

విశాలాంధ్ర-అనంతపురం: పది రూపాయల నాణెంపై అపోహలు సరికాదని, ఎక్కడైనా దీనిని వినియోగించవచ్చని బ్యాంకుఅధికారులు మంగళవారం తెలిపారు.కెనరాబ్యాంకు ఆధ్వర్యంలో నగరం లోని పలు దుకాణాలు స్వీట్ షాప్స్, టీ కొట్లు, కిరాణా షాపులు, హొటల్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. డివిజనల్ మేనేజర్ షేక్ మహబూబ్ , చీఫ్ మేనేజర్ సెంతిల్ కుమార్, మేనేజర్ దివ్యసిజ్యులు పాల్గొన్నారు.

రెండు రోజులు విద్యా సంస్థలకు సెలవులు

విశాలాంధ్ర-గుత్తి: మండల వ్యాప్తంగా ఈనెల 16, 17న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెలవు ప్రకటిస్తున్నట్లు గుత్తి మండల విద్యాధికారి రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రెండు రోజులు అల్పపీడనం ప్రభావం వల్ల భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలలకు రెండు రోజులు సెలవులు ప్రకటించాలని తెలిపారు.

విద్యార్థుల హృదయాల్లో అబ్దుల్ కలాం..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: విద్యార్థుల హృదయాలలో పదులంగా నిలిచిన మహనీయుడు అబ్దుల్ కలాం అని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి చెన్నారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో డా. ఎ.పి.జె. అబ్దుల్‌కలాం చిత్ర పటానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, కళాశాల సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం మహోన్నత ఉపాధ్యాయుడు, శాస్త్రవేత్త, ఆయన ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చి భారత రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి అని కొనియాడారు. భారతదేశ శాంతి సమాజ హితమే అభ్యుదయ మంత్రంగా భావించి తన జీవితాన్ని విద్యార్థుల తోనే కడదాక గడిపిన వ్యక్తి అబ్దుల్ కలాం అని అన్నారు, కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని యువతను మేలుకొల్పి అందరి చేత ది మిస్సైల్ మ్యాన్ అఫ్ ఇండియాగా పిలువబడ్డాడని తెలిపారు. కలాం ఆశయాలు ఈతరం వారికి తెలియాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఆచార్య చంద్రమోహన్ రెడ్డి, డా.కళ్యాణిరాధా, డా.ఓం ప్రకాష్, జోజిరెడ్డి, డి.ఆర్.లు దుర్గాప్రసాద్, రంగానాయక్, రమేష్, రమేష్, భోధనేతర, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అబ్దుల్ కలామ్ జయంతి ని పురస్కరించుకొని విజన్ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు మంగళవారం జయంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా కలాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.విద్యార్థులు ఆయన జీవిత చరిత్రను చెబుతూ నృత్య ప్రదర్శనలు చేశారు.. అదేవిధంగా "వరల్డ్ హ్యాండ్ వాష్ డే" కార్యక్రమంను నిర్వహించి విద్యార్థులకు వాటిప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా.విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ కలామ్ చిన్నప్పుడు ఉదయం 4గంటలకే లేచి పేపర్ బాయ్ గా పనిచేస్తూ ట్యూషన్ కెళ్ళి చదువుకున్నారని,ఆయన భౌతిక శాస్త్రంలో పట్టా పొంది భారత రక్షణ రంగంలో పనిచేసి క్షిపణి లను కనుగొని "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" పేరు గావించారని , హృదయానికి వేసే స్టంట్ ను రాజు గారితో కలసి కనుగొన్నారని,అలాగే ట్యాబ్ ను కనుగొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలామ్ అని ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా నాట్యమండలి కళాకారుడు చింతామోహన్ ఆకస్మిక మృతి

విశాలాంధ్ర-శింగనమల: బుక్కరాయసముద్రం మండలం రాఘవేంద్ర కాలనీకి చెందిన సీపీఐ ప్రజా నాట్య మండలి కళాకారుడు చింతామోహన్ మంగళవారం ఉదయం 5 గంటలకు ఆకస్మికంగా మృతి చెందాడు, ఆయన మృతి ప్రజానాట్య మండలికి తీరనిలోటని ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని బుక్కరాయ సముద్రం రాఘవేంద్ర కాలనీ సీపీఐ శాఖ ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీ...హెూంగార్డుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బ్రహ్మ సముద్రం : కళ్యాణదుర్గం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొని హెూం గార్డు శ్రీనివాసులు కుడికాలు విరిగిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న హెూంగార్డు శ్రీనివాసులు స్థానిక టీ సర్కిల్ సమీపంలోని సిటీ ప్యాలెస్ ముందు ట్రాఫిక్ నియంత్రణలో ఉండగా ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ఆయన కుడికాలు విరిగింది. స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆర్టీసీ బస్సును స్టేషన్‌ను తరలించారు.

ఇద్దరు మట్కా బీటర్ల అరెస్ట్

విశాలాంధ్ర- బెలుగుప్ప: మండల పరిధిలోని ఎర్రగుడి క్రాస్ వద్ద మట్కా నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులపై దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు. మంగళవారం సాయంత్రం పక్కా సమాచారం అందుకున్న పోలీసులు మట్కా నిర్వాహకులను దాడి చేసి అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి రూ.25,110 లు స్వాధీనం చేసుకొని నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

పూలే బాలికల పాఠశాలకు పాఠశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్

విశాలాంధ్ర-శింగనమల: నార్పల మండల కేంద్రంలోని మహాత్మజ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలకు ఐఎస్ఓ ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ సర్టిఫికెట్ వచ్చినట్లు పాఠశాలల కన్వీనర్ సంగీత కుమారి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు. ఈసందర్భంగా కన్వీనర్ సంగీత కుమారి మాట్లాడుతూ దేశంలో మొదటిసారి ఐఎస్ఓ సర్టిఫికెట్ అందుకున్న ప్రభుత్వ గురుకుల పాఠశాల అని తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యా బోధన పాఠశాల నిర్వహణ అందిస్తున్న పాఠశాల గా గుర్తింపు రావడానికి పాఠశాలలోని ఉపాధ్యాయులు సిబ్బంది ప్రతి ఒక్కరి కృషితోనే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. పాఠశాల సిబ్బందికి ప్రిన్సిపాల్ సంగీత కుమారికి పలువురు, అభినందనలు తెలిపారు.

శ్రమదానంతో రోడ్డు మరమ్మతులు



విశాలాంధ్ర-గుత్తి: మున్సిపాలిటీ పరిధిలో చెట్నేపల్లి జగనన్న కాలనీవాసులు మంగళవారం శ్రమదానంతో కాలనీవాసులు రోడ్డు మరమ్మతులను చేపట్టారు. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి రోడ్డు పూర్తిగా వాహనదారులకు సమస్యలు ఎదుర్కొంటున్న మున్సిపల్ అధికారులకు తమ సమస్యను పరిష్కరించాలని కోరిన స్పందించకపోవడంతో దీంతో జగనన్న కాలనీవాసులు శ్రమ దానంతో రోడ్డు నిర్మించుకున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు ఏర్పాటు చేయాలని జగనన్న కాలనీవాసులు కోరారు.

ఉన్నత విద్యకు చేయూత

విశాలాంధ్ర-రాప్తాడు: తూర్పు గోదావరి జిల్లాలోని ఆదిత్య యూనివర్సిటీలో బీటెక్ మొదటి ఏడాది చదువుతున్న బుడగల అక్షయ్ సాగర్‌కు గాడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు, అనంతపురం జీఎస్టీ కార్యాలయంలో జీఎస్టీ ఆఫీసర్ గా పనిచేస్తున్న గోవర్ధన్ గిరి లాప్ టాప్ కొనుగోలు కోసం మంగళవారం రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. చదువుతోపాటు క్రీడల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న అక్షయ్ సాగర్ 2019లో జపాన్ లో జరిగిన అంతర్జాతీయ సాఫ్టుబాల్ పోటీల్లో ఆడడానికి ఇండియా సాఫ్ట్ బాల్ జట్టుకు ఏపీ నుండి ఎంపిక కావడంతో జపాన్ వెళ్లాడానికి రూ.50వేలు ఆర్థికసాయం చేశారు. అక్షయ్ సాగర్ తండ్రి శ్రీనివాసులు విశాలాంధ్ర దినపత్రికలో రాప్తాడులో విలేకరిగా పనిచేస్తున్నారు.ఇప్పటికే క్రీడాకారులకు విద్యార్థులకు పేదకుటుంబాలకు దేవాలయ నిర్మాణాలకు ఆయన తనవంతు సాయం చేశారు. భవిష్యత్తులోనూ ఆర్థిక సాయం అందిస్తానన్నారు. ఈయన సేవలు గుర్తించి గతంలో పలు సంస్థల తరపున ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు.

ఈ పంట తనిఖీపై మూడు గ్రామాలలో గ్రామసభలు



విశాలాంధ్ర-ఆత్మకూరు: ఈ -పంట సామాజిక తనిఖీ కొరకు ముసాయిదా జాబితా ప్రదర్శన కొరకు సనప, బి.యాలేరు, మద్దిగుబ్బ లో వ్యవసాయ శాఖ గ్రామసభలు నిర్వహించింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి. సుచరిత మాట్లాడుతూ ఈ పంట ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ముసాయిదా జాబితాలో వున్న రైతుల ఈ -పంట నమోదు వివరములు అన్నీ సమగ్రముగా చదివి వినిపించి అభ్యంతరములు ఏమైనా ఉన్నచో వ్రాతపూర్వకంగా రైతుల నుండి తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మూడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వృత్తి విద్య కోర్స్ శిక్షణ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుతున్న 9,10 తరగతి విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులో భాగంగా ఆటోమొబైల్ కోర్స్ శిక్షణ ఇస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ తెలిపారు. ఉపాధ్యాయురాలు శాంతి ఆధ్వర్యంలో విద్యార్థులకు మెకానిక్ షాపులను, విద్యుత్ కేంద్రమును సందర్శించి వాటిపట్ల అవగాహన కల్పించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దాదాపు 30 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులకు వృత్తి విద్య కోర్సు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

సీసీ రోడ్డుకి భూమిపూజ

విశాలాంధ్ర-బెలుగుప్ప: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బెలుగుప్ప మండలం తగ్గుపర్తి, గంగవరం గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఈసందర్భంగా బెలుగుప్పలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డుకు ఎంపీడీవో, ఇంజనీర్‌లు భూమిపూజ చేశారు.రూ.24 లక్షల వ్యయంతో హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణం జరుగుతున్నట్టు వారు తెలిపారు. తగ్గుపర్తిలో రూ. 14 లక్షలతో సిసి రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. ఉపాధి హామీ, సచివాలయ ఉద్యోగులు, నాయకులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-ఉరవకొండ: చిన్నముష్టూరులో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు నెట్టెం రాంబాబు ఆధ్వర్యంలో మంగళ వారం పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో గ్రామంలో వడ్డే కాలనీ నందు మరియు పోతప్ప గుడి నుండి అనంతపురం హైవే రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎంపీడీవో బీ.వి. రవిప్రసాద్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి రమణ, సచివాలయ సిబ్బంది, గ్రామ వార్డు మెంబర్లు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చేతులు శుభ్ర పరచుకుందాం..ఆరోగ్యం కాపాడుకుందాం

విశాలాంధ్ర-కుందుర్పి: హ్యాండ్‌వాష్ కార్యక్రమంలో భాగంగా కుందుర్పి మండల పరిధిలోని లక్ష్మంపల్లిలో మంగళవారం హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. శరీరంలో భాగాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని ప్రతి ఒక్కరూ పాటించాలని వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివోఏ జ్యోతి, రాజేశ్వరి, ఆశా వర్కర్ సరస్వతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన మద్యం కోసం లక్కీ టెండర్లు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ ఎక్సైజ్ పరిధిలోని ఆరుమద్యం షాపులకు లాటరీ ప్రక్రియ ద్వారా అనంతపురంలోని జె ఎన్టీ్య లోన లాటరీ ద్వారా ప్రక్రియను ముగించారు.కనేకల్ మండల పరిధిలోని 4 మరియు బొమ్మల మండల పరిధిలోని రెండు మద్యం షాపులు గాను 146 మంది దరఖాస్తులు చేసుకున్నారని, అందరికీ తెలిసిన విషయమే. కాగా లక్కీ డ్రాలో మాత్రం ఆరు మద్యం షాపులకు దుకాణాలకు దక్కించుకున్న వారివి షాప్ నంబర్ వారి వివరాలు తెలిపారు. ఏటి /112 వడ్డే, చంద్రశేఖర్ మరియు ఏటి /113 పివి, మారుతి ప్రసాద్, ఇంకా ఏటి/ 114 ఆర్ ,నాగరాజు, ఏటి 115/ జి, రమేష్ బాబు ఇంకా ఏటి 116/ జి కుళ్లాయి స్వామి ఇంకా ఏటి 117/వై వెంకటేశులు దక్కించుకున్నారని ఎక్సైజ్ శాఖ వారు తెలిపారు.

ఎర్రగుంటపల్లిలో అభివృద్ధి పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని ఎర్రగుంట పల్లిలో మంగళవారం పంచాయతీ సెక్రటరీ దామో దర్ నాయుడు ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతి థిగా ఎంపీడీవో ఫజల్ భాష హాజరై ఎర్రగుంటపల్లి గ్రామంలోని సిసి రోడ్డు, మురికి కాల్వల పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఫజల్ భాష మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీల అభివృద్ధి కొరకు ఉపాధి హామీ నిధులను వినియోగించి గ్రామాలలో సిసి రోడ్లు, మురికి కాల్వల తదితర గ్రామ అభివృద్ధి పనులు చేస్తున్నారు. అందులో భాగంగానే ఎర్రగుంటపల్లి గ్రామంలో మురికి కాల్వల, సిసి రోడ్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంటపల్లి గ్రామ సర్పంచ్ యుగంధర్ ఏ ఈ సురేష్ రెడ్డి ఏపీవో ఆది నారాయణమ్మ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైద్యుల నియామకానికి చర్యలు చేపట్టండి..మంత్రికి ఎమ్మెల్యే విజ్ఞప్తి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రాయదుర్గం ప్రభుత్వాస్పత్రిలో తగినంత మంది వైద్యులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలోని బి.జె.పి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఆస్పత్రి సమస్యలను ఆయనకు వివరించారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు రాయదుర్గం ఆస్పత్రిని వంద పడకల సామర్థ్యానికి పెంచానని గుర్తు చేశారు. అప్పట్లోనే 22 డాక్టర్ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. తరువాత వైసిపి ప్రభుత్వం రాయదుర్గం ఆస్పత్రిని పట్టించుకోలేదన్నారు. కేవలం 11 డాక్టర్ పోస్టులను మాత్రమే భర్తీ చేసిందన్నారు. తదనంతరకాలంలో ఒకరు సస్పెన్షన్ కు గురికాగా మరో ఆరుగురు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలపై సగటున రోజుకు 500 మంది ప్రజలు వస్తుంటారన్నారు. ప్రస్తుతం కేవలం నలుగురు డాక్టర్లు మాత్రమే మిగిలారన్నారు. దీంతో ఓ.పి.తో పాటు ఆస్పత్రిలో చికిత్స పొందే రోగులకు సేవలందించడానికి చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. అందువల్ల సాధ్యమైనంత త్వరగా తగినంతమంది డాక్టర్లను నియమించాలని మంత్రిని కోరారు.

పీపీటీ కిట్లు పంపిణీ..

విశాలాంధ్ర-గుత్తి: మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ వర్కర్లకు నేషనల్‌సఫాయి కర్మచారి ఫెడరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా మంగళ వారం పిపిటి కిట్లు పంపిణీ చేసిన మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ సఫాయి కర్మచారి పనులు చేసే వర్కర్ల రక్షణార్థం పిపిటి కిట్లు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పి.రాంబాబు, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా, టిపిబిఓ అప్పస్వామి, హెల్త్ అసిస్టెంట్ నెట్టికళ్ళు, శానిటేషన్ సెక్రెటరీలు, మునిసిపల్ సిబ్బంది, వర్కర్లు పాల్గొన్నారు.

ఎస్కేయూలో సమగ్ర విచారణ చేపట్టాలి-ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్‌లో అదృష్టమైన కంప్యూటర్‌పై సమగ్ర విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమణయ్య మంగళవారం వీసీ అనితకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2021 జూలై 13న సైన్స్ బ్లాక్ లో 60 లక్షల రూపాయలు విలువ చేసే కంప్యూటర్ విడిభాగాలు చోరీ కావడం జరిగిందని. రూసా నిధులతో రెండు కోట్ల రూపాయలు వెచ్చించి విద్యార్థుల అభ్యున్నతకు ఏర్పాటు చేశారు. చోరీకి గురై ఎన్ని సంవత్సరాలు గడుస్తున్నా. దోపిడీదారుల వివరాలను బహిర్గతం చేసి చట్ట ప్రకారం చర్యలను చేపట్టాలని కోరారు.

గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని బ్రహ్మసముద్రం మండలంలో బుడమేపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమిలినేని సురేంద్రబాబు, జిల్లా కలెక్టర్‌వినోద్ కుమార్‌లు హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేస్తామని, ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని రోడ్డు మరమ్మతులు కూడా త్వరితగతన చేపడతామన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చాలా చోట్ల నాసిరకంగా శిథిలావస్థలో ఉన్నాయన్నారు. వాటిని కూడా మారుస్తామన్నారు. కుందుర్పి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ప్రారంభిస్తామన్నారు.రైతుల కోసం పశువులు, మేకలు గొర్రెలకు షెడ్ అని ఏర్పాటు చేస్తామన్నారు.బిటిపి కాలువకు భూమి అందించిన పరిహారం కోసం జలవనరుల మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రతి రైతుకు న్యాయం చేస్తామన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి సిసి రోడ్లకు భూమి పూజకార్యక్రమం నిర్వహించారు. అధికారులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కుందుర్పిలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కుందుర్పి: కుందుర్పి మండల కేంద్రంలోని విలువలబడిలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. డా.కలాం జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, శాస్త్రవేత్తగా తాను సాధించిన విజయాలను, దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకుని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.కలాం స్ఫూర్తితో విద్యార్థులందరూ బాగా చదువుకుని ఆదర్శంగా నిలవడంతో పాటుగా దేశానికి సేవలు అందించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలువల బడి ఉపాధ్యాయులు కోఆర్డినేటర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె పండుగ కార్యక్రమం

విశాలాంధ్ర-పామిడి: పామిడి మండల పరిధిలోనీ ఎద్దులపల్లి గ్రామంలో పంచాయతీలకు సంబంధించి మంగళవారం పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించే 25 లక్షల పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి.కె.తేజోత్స్న, మండల వైద్య అధికారి డాక్టర్ సుధాకర్, ఈవో ఆర్ డి.కృష్ణ కుమార్, పంచాయితీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దోపిడీని నియంత్రించలేరా..!

కఠిన చర్యలు తీసుకుంటున్నా ఆదుపుకాని అక్రమార్కులు

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. రాత్రి వేళల్లో అక్రమార్కులు దొంగ చాటుగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య ఇసుకాసురులపై ఉక్కు పాదం మోపుతున్ననూ, సంపాదనే ధ్యేయంగా ఇసుక నమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ ఇసుక తరలిస్తున్న టిప్పర్లు, ట్రాక్టర్లకు అపరాధ రుసుమును మాత్రమే చెల్లిస్తూ పోలీసులు పట్టుకున్న టిప్పర్లను, ట్రాక్టర్లను విడిపించుకొని షరా మామూలుగానే అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, మండల పరిధిలోని జూలా కాలువ వంక నుండి రాత్రి సమయాల్లో అక్రమంగా క్రాసింగ్ మీద ఇసుక తరలిపోతోందని, అందువల్ల పరిసర గ్రామాల్లో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుకాసురులపై తగిన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 16, అక్టోబరు 2024

ధర్మవరంలో మహిళలకు ఉచిత సివిల్స్ శిక్షణ

మంత్రి చొరవతో లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ శిక్షణ

విశాలాంధ్ర–ధర్మవరం: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ఢిల్లీకు చెందిన ప్రముఖ సివిల్స్ కోచింగ్ సంస్థ డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ వారు ధర్మవరంలో అక్టోబర్ 20 న ఆదివారం సంస్కృతి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉచిత సివిల్స్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఢిల్లీలో ఎన్నో సంవత్సరాలుగా లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ నుండి ఎంతోమంది సివిల్స్ లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గంలో కూడా డిగ్రీ పూర్తి చేసుకున్న యువతుల కోసం అన్ని వసతులతో కూడిన ఉచిత శిక్షణను అందించాలనే తపనతో లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ వారిని సంప్రదించగా వారు ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం కోసం ముందుకు వచ్చారని ఆయన చెప్పారు. ధర్మవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్టోబరు 20 , ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఆశావాహులకు సివిల్స్ సర్వీసెస్ పరీక్షకు సంబంధించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు . అభ్యర్థులకు ఒక అర్హత పరీక్ష నిర్వహించి, అందులో ఎంపికైన వారికి రెండు సంవత్సరాల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ సంస్థ అధినేత డాక్టర్ లక్ష్మయ్య ఈ శిక్షణ సంస్థలో చదివి ప్రస్తుతం కళ్యాణదుర్గం సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వినూత్న హాజరవుతు నారని తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలోని డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నిరు పేదలకు భూ పంపిణీ చేయాలి

విశాలాంధ్ర–పెనుకొండ: నిరుపేదలకు భూ పంపిణీ చేయాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి ఆధ్వర్యంలో సోమవారం సబ్‌కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో భూపోరాట సాధనకమిటీ నాయకులు నూర్జహాన్, అంజనమ్మ, ఆంజనేయులు, జమున, అరుణ, సరస్వతి,తలారి కిష్టమ్మ, సుమిత్ర, గీతాలు హరిజన అలివేలమ్మ,చందుబాయ్,జ్యోతిబాయ్, తిప్పేబాయ్, సుమిత్రభాయ్,శారదాబాయి, జ్యోతిబాయ్ తదితర భూములే నిరుపేదలు పాల్గొన్నారు. పెనుకొండ మండలం గోనిపెంటపంచాయతీలో నివాసమున్న భూమిలేని నిరుపేదలు రాసుకున్న అర్జీ మనవి మా తాతల ముత్తాతల కాలంనుండి గోనిపెంట గ్రామ నివాసులైన మేము వ్యవసాయ కూలిపనులు చేసుకుంటూ దాదాపు200 కుటుంబాలు ఎటువంటి భూమిలేని నిరుపేదలు కూలి నాలి చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాము మాకు ఎటువంటి సాగు భూమి లేదు పలుమార్లు ప్రభుత్వ అధికారులకు అర్జీలరూపంలో విన్నవించిన ఎలాంటి ఫలితం లేకుండా పోయింది ప్రభుత్వాలు మారినా పేదలకు ఒక సెంటు కూడా భూమిఇవ్వలేదు. ఏడు విడతల భూపంపిణీ కార్యక్రమం నిర్వహించి కొంతమందికి మాత్రమే భూమి ఇచ్చారు కావున భూమిలేని నిరుపేదలైన మాకు మూడు ఎకరాలు సాగుభూమి ఇప్పించాలని కోరారు. పెనుగొండ మండలం గోనిపెంట పంచాయతీ భూ పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉప తహసీల్దారు ప్రసాద్‌కి వ్యక్తిగత అర్జీలకు కూడిన వినతి పత్రం అందించారు.

కడప జిల్లా ఇన్చార్జి మంత్రిగా కవిత నియామకం

విశాలాంధ్ర–పెనుకొండ: రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రిని రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ కడప జిల్లా ఇన్చార్జి మంత్రిగా బాధ్యతలను అప్పగిస్తున్నట్లు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రకటన వెలువడింది, మంత్రి సవితమ్మ కడప జిల్లాకు సంబంధించిన రాజకీయ వ్యవహారాలు అధికారిక వ్యవహారాలు చూస్తారని తెలిపారు.

ఆకస్మికంగా సబ్ జైలను తనిఖీ చేసిన జిల్లా జడ్జి

విశాలాంధ్ర–పెనుకొండ: అనంతపురం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జి.శివప్రసాద్ యాదవ్ మంగళవారం సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా సబ్ జైలులోనిబ్యారెకులు, మరుగుదొడ్లు, వంటగది, స్టోర్ రూమ్, రికార్డులు పరిశీలించారు.అనంతరం ఖైదీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలందరూ బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ అజ్జుహుస్సేన్, అనంతపురం కోర్టు సిబ్బంది, మరియు పెనుకొండ లోక్ అదాలత్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో రైతు కు అధిక దిగుబడి

విశాలాంధ్ర–పెనుకొండ: మొక్కజొన్న సాగులో నవ భారత్‌సంస్థకు చెందిన రాజా విత్తనాలు వినియోగించడం ద్వార రైతులు తక్కువపెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని ఆ కంపెనీ ఏఎస్‌ఎం (ఏరియా సేల్స్‌మేనేజర్) మల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దుద్దేబండలో రైతు శ్రీనివాసులు సాగు చేసిన రాజ మొక్కజొన్న తోటలో రైతులతో అవగాహన కల్పించారు. రాజా విత్తనం వినియోగించడంతో ఎకరం విస్తీర్ణంలో 35-40 క్వింటాళ్లు దిగుబడి వచ్చిందన్నారు. డిస్ట్రిబ్యూటర్ శ్రీకాంత్‌రెడ్డి, మాట్లాడుతూ పెనుకొండ ప్రాంతానికి నవభారత్ రాజా సీడ్స్ మొక్కజొన్న చాలా అనువైన పంటగా ఒక్కసారి విత్తనాలు వేసుకున్న రైతులు ఈ విత్తనాన్ని అడుగుతున్నారని.. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి రావడంతో రైతులు ఆశాజనకంగా విత్తనం పట్ల మొగ్గు చూపుతున్నారని ఆయన తెలిపారు,గ్రామంలోని పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మోరబాగల్ లో పల్లె పండుగ వారోత్సవాలు

విశాలాంధ్ర–గుడిబండ: మండలంలోని మోరబాగల్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీటీసీలు పురుషోత్తం, రాజేంద్ర, గంగాధర్‌లు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కోసం మోరబాగల్ కు రూ.73.24 లక్షలను 371 కుటుంబాలకు అభివృద్ధికి వివిధ పనులను గుర్తించి అభివృద్ధి చేసేందుకు సిమెంట్ రోడ్.బీటీ రోడ్,గోకుల షెడ్లు,ఫారం ఫండ్, పండ్ల తోటల పెంపకం పంట కాలువ పునర్దీకరణ కోసం నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ చేతులు మీదుగా సీసీ రోడ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజన్న, టెక్నికల్ అసిస్టెంట్ కాచికుంట వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్, తెదేపా నాయకులు సన్న లింగప్ప, కమ్మరి తిప్పేష్, హనుమంతరాయప్ప, కృష్ణమూర్తి, రామప్ప, గోవిందప్ప, సుదర్శన్, మూర్తి, దినేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర–ధర్మవరం: ఆకాల మరణం చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాకి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికసంఘం కార్మికులు తమ వంతుగామంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. నాగేంద్ర కుటుంబానికి రూ.39,600, మల్లికార్జున కుటుంబానికి 35600ల నగదును ఆయా కుటుంబాలకు అందించడం జరిగిందని జే.వి.రమణ, మండల కన్వీనర్ టి.అయూబ్ ఖాన్, కో కన్వీనర్,ఎస్ వెంకటేష్, మున్సిపల్ కార్మిక సంఘం శ్రీ సత్య సాయిజిల్లా అధ్యక్షులు,ఎం బాబు, పట్టణ అధ్యక్షులు,ముకుంద తెలిపారు. అనంతరం పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ ధర్మవరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులుగా కొన్నేళ్లుగా పని చేస్తూ ధర్మవరంలో పరిశుభ్రత కోసం పాటుపడిన కార్మికులు నాగేంద్ర. మల్లికార్జున. మరణించడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురి కాకూడదనే ఉద్దేశంతో తోటి కార్మికులు వారి వంతు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వంతో దాతృత్వాన్ని చాటుకుంటూ కార్మికుల కుటుంబాలని ఆదుకోవడం జరిగిందని తెలిపారు. ధర్మవరం మున్సిపాలిటీ అధికారులు స్పందించి ప్రభుత్వం తరపున ఆదుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ఓబులేసు, పుల్లన్న, చేన్నకేశవ. పెద్దక్క కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు

టీడీపీ సభ్యత్వ నమోదు.. కుటుంబానికే భరోసా

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: టీడీపీ సభ్యత్వ నమోదు కేవలం గుర్తింపు మాత్రమే కాదని..అది ఆ కుటుంబానికే భరోసా లాంటిదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, ముఖ్య నాయకులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై దిశానిర్దేశ్యం చేశారు. టీడీపీలో రూ.వందతో సభ్యత్వం తీసుకుంటే.. రెండేళ్ల పాటు రూ.2లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉండేదని.. అయితే ఇప్పుడు అదే రూ.వందతో రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించే అంశంపై ఈనెల 18న సీఎం నాయుడు స్పష్టత ఇచ్చే అవకాశం ఉందన్నారు. కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే.. వారి పిల్లల చదువులు, ఉద్యోగాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తుందన్నారు. రూ.లక్ష చెల్లిస్తే..శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తలకు, పార్టీని నమ్మిన వారికి అండగా ఉండేలా మంత్రి లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. పార్టీలో ఏవైనా పదవులు లేదా ఇతర అంశాల్లో ప్రాధాన్యత ఉండాలన్నా..సభ్యత్వ నమోదు తప్పనిసరన్నారు. త్వరలో క్లస్టర్ ఇన్ ఛార్జి, యూనిట్ ఇన్ ఛార్జి, పోలింగ్ బూత్ ఇన్ ఛార్జిలకు టెలిగ్రామ్‌బాట్ ద్వారా సభ్యత్వం నమోదుకు అనుమతి ఇస్తామన్నారు. సభ్యత్వ నమోదుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

ఘనంగా అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం



విశాలాంధ్ర–ధర్మవరం: స్థానిక రేగాటిపల్లి రోడ్డులోని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల మధ్య కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విద్యార్థుల కోసం, వారి భవిష్యత్తు తీర్చిదిద్దడం కోసం ఆయన చేసిన కృషికి నివాళిగా ఆయన జయంతిని అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం గా జరుపుకుంటామని ఆయన తెలిపారు.డైరెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి మరియు కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం తన జీవితాంతం వరకు విద్యార్థుల ఉన్నతి కొరకు వారి భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దాలని అనిర్వచనీయ కృషిని చేశారని వారు తెలిపారు. భారత మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త అందరికీ ఆదర్శప్రాయుడని, అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. నిరాడంబరుడు, నిఘర్వి, బాలల మనసుతో కలిగిన భారతీయ శాస్త్రవేత్త ప్రపంచపు గుర్తింపు పొందిన గొప్ప నాయకుడు అబ్దుల్ కలాం అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఏవో రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన దేవి నవరాత్రి మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర–ధర్మవరం: స్థానిక కెపిటి వీధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ, వాసవి మహిళా మండలి, ఆర్య వైశ్య యువజన సంఘం తదితర అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు ఈ నెల 3 నుండి 15వ తేదీ వరకు 13 రోజులు పాటు నిర్వహించారు. పది రోజులుగా అమ్మవారు వివిధ అలంకరణ రూపాలలో భక్తాదులకు దర్శనమిచ్చారు. చివరి రోజు మంగళవారం వాసవి మాతకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అర్చకులు నారాయణ మూర్తి, చంద్రశేఖర శర్మ అమ్మవారిని వివిధ పూలలతో అలంకరించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. తదుపరి అమ్మవారికి వివిధ అభిషేకాలతో పాటు సంప్రోక్షణ కార్యక్రమం కూడా ఆర్యవైశ్యులు, భక్తాదులు, దాతల నడుమ విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమం వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అధ్యక్షురాలు పోడమల రూపరాగిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్య వైశ్యలు, ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ, అనుబంధ సంస్థలు పాల్గొన్నారు.

భారీ వర్షాలున్నాయి.. అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర–ఆగళి: భారీ వర్షాలున్న కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి శేఖర్ నాయక్ సూచించారు. మండలంలోని మధుడి గ్రామ రైతు సేవా కేంద్ర పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మాట్లాడుతూ ఈ 3-4 రోజుల పాటు భారీ వర్షాల కారణం గా రైతులు చాలా అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. కోతకి వచ్చిన పంటను కోయకూడదని ముందుగా కోసిన పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులందరూ ఆశక్తి చూపాలని, రసాయనక ఎరువుల వినియోగం తగ్గిస్తూ సేంద్రీయ విధానాన్ని అవలంబించాలని, తద్వారా మంచి పంటలు పండుతాయని, రసాయనిక ఎరువులు పూర్తిగా తగ్గించి నాణ్యమైన పంటను పొందటానికి ఈ సేంద్రియ విధానం ఎంతో మేలు చేస్తుందన్నారు. జడ్.పి.ఎన్.ఎఫ్ ద్వారా మండలంలో రెండు యూనిట్లు ఇనగలూరు మధుడి ఉన్నాయని తెలిపారు.

పశుసంవర్ధక శాఖ వారు రైతులకు పశువులకు ఇన్సూరెన్స్ ఉందని, పాడు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రిప్ రిజిస్ట్రేషన్ గురించి వివరించారు. ఆర్బిఐ శాఖ కౌన్సిలర్ బ్యాంక్ సేవలు ప్రమాద బీమా వంటి వాటిపై వివరించారు. ఈ కార్యక్రమం కి సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతులు జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో కొత్త వెలుగులు చిగురిస్తున్నాయి-ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

విశాలాంధ్ర–ముదిగుబ్బ: మండలంలోని చిన్న కోట్ల గ్రామ పంచాయతీలో రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని ఆహ్లాదకరమైన పండుగ వాతావరణంలో గ్రామ ప్రజలు కల్మషం లేకుండా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు . ఈ కార్యక్రమం లో భాగంగ ఎంపీపీ సీసీ రోడ్లు కు భూమి పూజ చేశారు. గ్రామాలన్ని సస్యశ్యామలంగా ఉండాలని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అని అదేవిధంగా గ్రామాల్లో మళ్ళీ కొత్త వెలుగులు చిగురుతున్నాయంటూ ఎంపీపీ తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల అధికారులు ఎంపీడీఓ విజయ్ భాస్కర్ , ఈ ఓ ఆర్ డి దివాకర్ , ఏపీవో రమణ రెడ్డి , పంచాయతీ సెక్రటరీ ముస్తఫా , సచివాలయం సిబ్బంది, బీజేపీ మండల నాయకులు, క్రిష్ణ మూర్తి, సత్య సాయి జిల్లా బీజేవైఎం కార్యదర్శి బిల్లు కుళ్లాయప్ప, చిన్న కోట్ల గ్రామ పంచాయతీ పెద్దలు రఘు రాముడు, ప్రభాకర,చంద్ర,భాను ప్రకాష్ నాయుడు,రాజా,కిరణ్ కుమార్ రెడ్డి,ఉతప్ప, లక్ష్మణ,సునీల్ నాయుడు,కర్ణ,వెంకటరమణ రెడ్డి, మురళి,గోపాల్, నరసింహులు, కొండయ్య గ్రామాల పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర–ఆత్మకూరు: ఐదేళ్ల పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామాలకు.. ఇప్పుడే మంచి రోజులు వచ్చాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా.. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామంలో ఆమె పర్యటించారు. ముందుగా గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చిన పరిటాల సునీతకు కృతజ్ఞతలు చెబుతూ.. గ్రామస్తులు భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్వయంగా పరిటాల సునీత పాల్గొన్నారు. అనంతరం యాలేరు పంచాయతీ కేంద్రంలో 36 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. అలాగే 9.20 లక్షలతో నిర్మించబోయే ఎనుముల షెడ్లకు కూడా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పరిటాల సునీత మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసిపి పాలనలో బి.యాలేరు గ్రామం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. వైసిపి నాయకులు అనేక దౌర్జన్యాలకు పాల్పడ్డారని.. ఆరోజు నేను ఎమ్మెల్యేగా లేకపోయినప్పటికీ ఈ గ్రామానికి అండగా నిలిచానని గుర్తు చేశారు. ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి కానీ.. నేను మాత్రం ప్రజలకు అండగా ఉంటానన్నారు. గత ఐదేళ్లలో ఇక్కడ భూములు లాక్కున్నారని, రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారన్నారు. వీటన్నింటిని త్వరలోనే పునరుద్ధరిస్తామన్నారు. ఎస్సీ కాలనీలో తాము ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తే.. వాటిని రద్దుచేసి వైసీపీ నాయకులు కాజేసే ప్రయత్నం చేశారన్నారు. బాధితులు కూడా పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసిన పరిస్థితి కూడా కనిపించిందన్నారు. ఇలాంటి ఎన్నో కష్టాలు తర్వాత మనకి మంచి రోజులు వచ్చాయని సునీత అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్య తీర్చే బాధ్యత నాది అంటూ ఆమె హామీ ఇచ్చారు. గ్రామంలో స్మశానవాటికకు, పాఠశాలకు ప్రహరీ గోడలు, మూడు కమ్యూనిటీ భవనాలు, పశువుల ఆసుపత్రి నిర్మించాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సునీత దృష్టికి తీసుకురాగా.. పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఒక్క ఆత్మకూరు మండలంలోనే 109 ఎనుముల షెడ్లు మంజూరయ్యాయని చెప్పారు. 100 రోజుల్లోనే రాప్తాడు నియోజకవర్గంలో సిసి రోడ్లకు 25 కోట్లు తీసుకొచ్చామని... రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తామన్నారు. పండ్ల తోటలకు వాటర్ షెడ్స్ నిర్మాణాల కోసం పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి త్వరలోనే ఇంటి పట్టాలు, ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు అందజేస్తామని పరిటాల సునీత హామీ ఇచ్చారు.

అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

విశాలాంధ్ర–పుట్లూరు: పల్లెల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం అరకటవేములలో చేపట్టిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. రూ.10 లక్షలతో జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనులకు శిలా ఫలకాన్ని ప్రారంభించారు.సీసీ రోడ్లు నిర్మాణం, గోకులం పథకం కింద లబ్ధిదారుడు వెంకటరమణ చెందిన 3 సెంట్ల స్థలంలో షెడ్‌కి భూమి పూజ చేసి. పప్పు శెనగ విత్తనాలును రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర–పెనుకొండ: స్థానిక శ్రీ కృష్ణదేవరాయ సర్కిల్ పరిసరాల సుందరీ కరణ, బస్‌షెల్టర్ నిర్మాణాలను పరిశీలించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత మంగళవారం పరిశీలించారు. కూటమి నాయకులు పాల్గొని జాతీయ రహదారి పక్కన సుందరీకరణ చేపడితే ఇక్కడికి విచ్చేసే ప్రయాణికులు, పట్టణ వాసులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారిలో వచ్చే ప్రయాణికుల కోసం బస్ షెల్టర్ నిర్మాణం చాలా అవసరమని వెంటనే నిర్మాణం పనులు చేపట్టి కూర్చోవడకి సిమెంట్ కుర్చీలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.మంత్రి వెంట అధికారులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, శ్రీరామ్‌యాదవ్, శ్రీనివాసులు, త్రివేంద్ర, సిద్దయ్య సూర్యనారాయణ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్రెల చోరి ముద్దాయిలు అరెస్టు

విశాలాంధ్ర–ఓబుళ దేవర చెరువు: మండలంలోని మిట్టపల్లికి చెందిన రంగయ్యనాయుడి గొర్రెల చోరికి సంబంధించి నలుగురు ముద్దాయిలను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 13న జరిగిన గొర్రెల చోరీ జరిగింది.పోలీసులకు అందిన సమాచారం మేరకు మల్లాపల్లి కొత్తరోడ్డు వద్ద బాపట్ల బండి శశికుమార్,పాలపర్తి వెంకటేశ్వర్లు,పులి వరప్రసాద్, చీరాల కోనేటి పాలరాజులను అరెస్టు చేసి, వీరి నుంచి పది గొర్రెలతో పాటు ఆటోను స్వాదీనం చేసుకొన్నట్లు తెలిపారు. సులభంగా డబ్బు సంపాదన, మద్యానికి బానిసై ఇలా దొంగ తనాలకు పాల్పడు తున్నట్లు తమ విచారణలో వెల్లడైనట్లు వివరించారు. ఏఎస్ఐ రమణారెడ్డి, కిశోర్ రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తకోటలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర–బుక్కపట్నం: మండల పరిధిలోని కొత్తకోటలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్య అతిథిగా వీడీ సుదర్శన్, ఏడీఏ సనావుల పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలైన డ్రిప్పు, స్పింకర్లు వంటి వాటిని ఉపయోగించి లాభసాటి ప్రయోజనాలు పొందాలని తెలిపారు. అదేవిధంగా రైతు సాగుచేసే వరి, మొక్కజొన్న,వేరుశనగ, కంది తదితర పంటలకు సంభవించే వ్యాధులు, వాటి నివారణ పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సాగు చేసిన వేరుశనగ పంటను పరిశీలించి తగుసలహాలు సూచనలు చేశారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సతీష్ బాబు, రైతు భరోసా సిబ్బంది సూర్యనారాయణ, వెల్ఫేర్ అసిస్టెంట్ రమణారెడ్డి, నిర్మల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర–పెనుకొండ: స్థానిక ఆర్టీసీబస్టాండ్ వద్ద అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకొని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించి,భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు అబ్దుల్ కలాం అన్నారు.దేశం కోసం తన జీవితాన్ని త్యాగం అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని అభివర్ణించారు. జీవితం ఎల్లప్పుడూ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం భారతదేశపు మిస్సైల్ మ్యాన్‌గా పేరు పొందిన భారతరత్న అబ్దుల్ కలామ్ కలలు కనండి.వాటిని సాకారం చేసుకోండి అని ఆయన చేసిన బోధనలు భావి తరాలకు ఎప్పటికీ మార్గదర్శనం చేస్తాయని మంత్రి అన్నారు. అధి కారులు, కూటమి నాయకులు పట్టణ అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ , సర్పంచ్ శ్రీనివాసులు, త్రివేంద్ర, సిద్దయ్య, సూర్యనారాయణ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా..

విశాలాంధ్ర–ధర్మవరం: ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా సత్య కుమార్ యాదవ్‌ను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శిరీష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ తన వంతుగా ఎన్టీఆర్ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికు కృతజ్ఞతలు తెలిపారు.

పల్లె పండుగలో ప్రధాని ఫోటో ఉండాలి

విశాలాంధ్ర–ధర్మవరం: రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ వారోత్సవాలు సందర్భంగా ఫ్లెక్సీలు వాల్ పెయింట్ సిటిజెన్ నాలెడ్జ్ బోర్డులపై తప్పనిసరిగా ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఖచ్చితంగా ఉండాలని జన సేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు తప్పనిసరిగా ప్రధాని, ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నం, పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకం లోగోలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు.

పరిటాల శ్రీరాములు కలిసిన విద్యుత్తు అధికారులు

విశాలాంధ్ర–ధర్మవరం: శ్రీసత్య సాయి జిల్లా పుట్టపర్తి విద్యుత్‌శాఖ ఎస్ఈగా నియమింపబడినసురేంద్ర, ఈఈగా నియమించబడిన శివరాంలు మర్యాద పూర్వకంగా అనంతపురం క్యాంపు కార్యాలయంలో పరిటాల సునీతమ్మను, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరాముని గౌరవపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా విద్యుత్ కొరత లేకుండా, 24 గంటలపాటు ప్రజలకు అందించేలా కృషి చేయాలని వారు కోరారు.

ఈనెల 17 వరకు పాఠశాలలకు సెలవులు

విశాలాంధ్ర–ధర్మవరం: ప్రభుత్వ కలెక్టర్, డీఈవో ఆదేశాల మేరకు జిల్లాలో తుపాను కారణంగా, వర్షపాతం అధికంగా వచ్చే సూచనల మేరకు ఈనెల 17 వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పూర్తిగా సెలవులు ప్రకటించడం జరిగిందని మండల విద్యాధికారులు రాజేశ్వరిదేవి, గోపాల్‌నాయక్‌లు మంగళవారం తెలిపారు. నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడ కూడా అదనపు తరగతులు నిర్వహించరాదని హెచ్చరించారు.

వాల్మీకి జయంతికి ఆహ్వానం

విశాలాంధ్ర–అగళి : ఈనెల 17 న జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వాల్మీకి జయంతి వేడుకలకు హాజరు కావాలని మండలంలోని వాల్మీకి నాయకుకు బీసీ హాస్టల్ వార్డెన్ సికిందర్‌భాష ఆహ్వానించారు. ఈ సందర్భంగాజిల్లా వాల్మీకి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్‌ను వాల్మీకి అంతరాష్ట్ర కో-ఆర్డినేటర్ మంజు నాథ్‌ను మంగళవారం వార్డెన్ సికిందర్ బాష కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 16, అక్టోబర్ 2024

సామూహిక అత్యాచార ఘటన నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-హిందూపురం : శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలం నల్ల బొమ్మానిపల్లి సమీపంలోని నిర్మాణంలోని పేపర్‌మిల్లులో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఒక వ్యక్తి అతని భార్య , కోడలిపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టిన సంఘటనలో 48 గంటల లోపే నిందితులను అరెస్టు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం మంత్రి, డిజిపి ఆదేశాలతో ఈ కేసును జిల్లా ఎస్పీ రత్న ఐపీఎస్ చాలెంజిగా తీసుకొని స్వయంగా రంగం లోకి దిగారు. ఆధారాలు సేకరించడంతోపాటు సిసి ఫుటేజ్ ద్వారా నిందితుల ముఖ చిత్రాలను గుర్తించి 4, ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, నలుదిక్కుల గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాచారానికి ఒడిగట్టిన నిందితుల జాడ తెలుసుకొని 48 గంటలలోపే నిందితులను అరెస్టు చేసి ఈ సంచలన కేసుకు తెరదింపారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితుల నుండి 5200 రూపాయలు, ఒక మొబైల్ ఫోనును రెండు ద్విచక్ర వాహనాలును స్వాధీన పరుచు కున్నారు. ఎరికల కావడి నాగేంద్ర, సాకే ప్రవీణ్ కుమార్, 3.పరారీలో ఉన్న ముద్దాయి:- చాకలి శ్రీనివాసులు శ్రీనాథ్, రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన దోపిడీకేసులో ముద్దాయి. వీరితో పాటు ముగ్గురు మైనర్లను కూడా అదుపులో ముద్దాయిలను తీసుకోవడం జరిగిన్నారు. ఇద్దరు మహిళలు కర్నాటక రాష్ట్రము, కు చెందిన వ్యక్తి అతని భార్య , అతని కుమారుడు మరియు కోడలు వీరు గత ఐదు నెలల క్రితము నుండి వారి జీవనోపాధి నిమిత్తము చిలమత్తూరు మండలము నల్లబొమ్మన పల్లి గ్రామ సమీపములోని నిర్మాణం లో ఉన్న. ఆర్ ఎన్ పేపర్ మిల్స్ లో రేకుల షెడ్లయందు కాపురము ఉండేవారు, సదరు కంపెనీ కి వాచ్ మ్యాన్ గా పని చేయుచుండగా, అతనికి అతని భార్య తోడుగా ఉండేది, అతని కొడుకు పాలసముద్రం క్రాస్ దగ్గర లో ఉన్న డీఎస్సీ కంపెనీలో , అతని కోడలు కోడూరు తోపులో సమీపములో గల గార్మెంట్స్ ఫ్యాక్టరీ లో పనికి పోతు ఉండేది. ఇద్దరూ రాత్రికి ఆర్ ఎన్.పేపర్ మిల్స్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేవారు. అలాగే 11 వ తేదీ రాత్రి 10 గంటలకు భోజనం చేసిన తరువాత వాచ్ మెన్ , అతని భార్య మొదటి షెడ్డులో గల ఒక రూములో , అతని కొడుకు, కోడలు మరియొక రూములో పడుకొని ఉండగా 11,12వతేదీ అర్ధరాత్రి సుమారు 02.30 నిమిషముల సమయంలో, ఆరు మంది రెండు బైకుల లో వచ్చి వారిని బెదిరించి, కొట్టి, డబ్బు దోచుకొని పోవడమే కాకుండా, అ కుటుంబం లో గల ఇద్దరు మహిళల పై అత్యాచారం చేసి ,లేపాక్షి వైపు వెళ్లిపోయారు. రాబడిన సమాచారం ఏ వన్, ఎటు-ముద్దాయిలతోపాటు మరియు ముగ్గురు చట్టంతో సంఘర్షణ పడుతున్న బాలురు పెద్దమనుషుల సమక్షములో 14 తేది మధ్యాహ్నం 2 . గంటలకు హిందూపురం - పాలసముద్రం రోడ్డు ప్రక్కన గల బిట్ కాలేజీ వెనుక వైపున దంపింగ్ యార్డ్ నందు ఏ వన్, ఏ టు లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి ఒక మొబైల్ ఫోను , రూ.5,200/- మరియు రెండు మోటార్ సైకిల్ ను స్వాదీనము చేసుకోవడం జరిగిందిన్నారు. మీడియా సమావేశంలో హిందూపురం డిఎస్పి కె.వి మహేష్ , సిఐ లు ఆంజనేయులు, అబ్దుల్ కరీం జనార్దన్, రాజగోపాల్ నాయుడు, ఎస్సై, ఎస్ఐ ప్రదీప్ కుమార్, అసలు సిబ్బంది పాల్గొన్నారు. అరెస్టు కు క్రియాశీలకంగా పనిచేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించడంతో పాటు క్యాష్ రివార్డ్స్ ను అందజేశారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడడంలో ప్రభుత్వం వైఫల్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మద్యం టెండర్లలో కూటమి ఎమ్మెల్యేలు మరియు నాయకుల దౌర్జన్యాలు మితిమీరి పోయాయని దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మద్యం టెండర్లలో పాల్గొన్న ఇతరులను టిడిపి ఎమ్మెల్యేలు నాయకులు బహిరంగంగా 15 నుంచి 20 శాతం తమకు వాటా ఇవ్వాలని బెదిరించడం అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. దౌర్జన్యకర ప్రజాప్రతినిధులను అదుపు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా విఫలం చెందారని తెలిపారు. దౌర్జన్యాలు ఎక్కడ జరిగిన ప్రశ్నిస్తానన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఇన్ని అరాచకాలు జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో వరుసగా చిన్నారులు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. సత్య సాయి జిల్లాలో అత్తా కోడలు పై సామూహిక అత్యాచారాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది అన్నారు. పిఏబీఆర్ డ్యాం నుంచి తాగునీటిని సరఫరా చేసే కార్మికులు జీతాలు ఇవ్వాలని సమ్మె చేస్తున్నారని దీనివల్ల వందలాది గ్రామంలో తాగునీటి సరఫరా ఆగిపోయిందని కార్మికులకు న్యాయం చేసి ప్రజలకు తాగునీటిని అందించడంలో పాలక పార్టీ పూర్తిగా విఫలం చెందిందన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ పప్పు శనగ విత్తనాలు మార్కెట్లో ధర కన్నా అధిక ధరలకు పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినప్పటికీ రైతుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద రూ.20వేలు ఇస్తామన్న ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలిబెట్టుకోలేకపోయిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అలాగే ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు.

విధి నిర్వహణలో కృషికి రివార్డ్

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: రాష్ట్రంలో సంచలనం రేపిన చిల మత్తూరు మండలంలో జరిగిన గ్యాంగ్ రేప్ నిందితులపై అధికారుల ఆదేశాల మేరకు చాకచక్యముగా పట్టుకున్న క్రమంలో కృషి చేసిన చిలమత్తూరు పోలీస్ కానిస్టేబుల్ పోతలయ్యకు మంగళవారం సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న రివార్డులు అందించారు. చిలమత్తూరు పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న పోతలయ్య తనవంతు కృషి చేయడం హర్షనీయమని ఇలాంటి వారు చిలమత్తూర్ స్టేషన్‌లో ఉండడం మనకు గర్వకారణం అంటూ మండల ప్రజలు కొనియాడుతున్నారు.

అగ్రహారం-హుణిసేకుంట రోడ్డు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని మల్లసముద్రంలో డ్రైనేజ్,సిసి రోడ్లును ఏర్పాటు చేయాలని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని స్థానిక జనసేన నాయకులు ఉదయ్ కుమార్ తదితరులు మంగళవారం వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా గ్రామంలో డ్రైనేజీ,రోడ్లు సమస్య వల్ల తేలికపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయమై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని మల్లసముద్రం,బి.జీ హళ్లి గ్రామాలలో సిసి రోడ్లు,డ్రైనేజ్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించి,రోగాల బారిన పడకుండా చూడాలని కోరారు అదేవిధంగా హుణిసేకుంట నుండి అగ్రహారం వరకు గల మట్టి రోడ్డును తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని కోరగా వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన,కూటమి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: పల్లెపండుగ కార్యక్రమంలో బాగంగా మండల పరిదిలోని దేమకేతేపల్లి,నల్లబొమ్మనపల్లిలో అభివృద్ధి పనులకు భూమి పూజా సుమారు రూ 50 లక్షల పనుల ప్రారంభం కార్యక్రమం లో ఎండీఓ రమణమూర్తి, ఈఓఆర్డీ బాస్కర్,టీడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి,గంగాధర్ జనసేన మండల కన్వీనర్ చిన్నా ప్రవీణ్,సర్పంచ్ లు కూటమి నాయకులు భయపరెడ్డి, బేకరీ గంగాధ, నందీష్, అశ్వతప్ప పాల్గొన్నారు.

రావికుంట చెరువులో పడి వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-గోరంట్ల: మతిస్థిమితం లేక పట్టణంలోని రావికుంట చెరువులో పడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన గోరంట్ల పట్టణంలో చోటు చేసుకుంది, సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని రెడ్డివారి వీధికి చెందిన చర్మాల బీబీజాన్ (83) అను వృద్ధురాలు కొంతకాలంగా మతి స్థిమితం లేక తిరుగుతుండేదని, మూడు రోజులుగా ఇంటి నుండి వెళ్లి పోయిందని మంగళవారం ఉదయం రావికుంట చెరువులో శవం తెలియాడుతుండగా విచారణ జరిపి, బీబీజాన్ గా గుర్తించామన్నారు. ఆమె మనుమడు అన్సర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామాల్లో కొనసాగుతున్న పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-పామిడి : మండలం పరిధిలోనీ జి.కొట్టాల కాలాపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని డి.లీనా వసుంధర ముందుగా రైతులతో సభ నిర్వహించి ఖరీఫ్ 2024 పంట సాగు కోత వివరాలు రైతులకు చదివి వినిపించారు. తదుపరి గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల పంటలకు నష్టం ఏమైనా జరిగినదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు అనంతరం పొలాల్లో వెళ్లి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కేశవ, సంజీవరెడ్డి, భాలిరెడ్డి, నల్లప,వ్యవసాయ కార్యాలయ సిబ్బంది శ్రీనివాస, రామాంజినేయులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల ఓటిపిఆర్ ఐలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలుమంగళవారం ఘనంగా నిర్వహించారు.

అబ్దుల్ కలాం చిత్రపటానికి డైరెక్టర్ బి దుర్గాప్రసాద్ పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ.. భారత క్షిపణి పితామహుడు, గురువుగా, శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన మహోన్నత నేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-కంబదూరు: మండల పరిధిలోని పలు గ్రామాలలో సీసీ రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ దీపాలు, తదితర సమస్యలు ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. మండల అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు, మాజీ సర్పంచ్ అనిల్ చౌదరి, మాజీ జెడ్పిటిసిలతో కలిసి మా గ్రామాల సమస్యలను పరిష్కరించాలనివిన్నవించారు.

ప్రతి పల్లె అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉంది

విశాలాంధ్ర-లేపాక్షి : అధికారం వచ్చిన 100 రోజుల్లోనే ప్రతి పల్లెలో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తూ అభివృద్ధివైపు పైనిస్తుందని నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బి శలమానం పల్లి నుండి ఓబులాపురం వరకు రూ.3 కోట్లతో బీటీ రోడ్డు ఏర్పాటుకు స్థానిక సర్పంచ్ నాగేంద్రబాబు టిడిపి మండల కన్వీనర్ జయప్ప, ఎంపీడీవో నరసింహమూర్తి భూమి పూజ చేశారు. అనంతరం నాయన పల్లి క్రాస్ నుండి కల్లూరు వరకు బీటీ రోడ్డుకు నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. ఇంతటి అభివృద్ధికి శ్రీకారం చుట్టిన డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కు నాయకులు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపీవో మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ మాజీ సర్పంచ్ మాలక్క తెలుగు యువత నాయకుడు అభి ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందు కూటమి నాయకులు పాల్గొన్నారు..

రీచ్‌ల వద్దనే ఇసుకను పొందవచ్చు...జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రస్తుత ప్రభుత్వ నిబంధనలు మేరకు జిల్లాలోని ఆయా రీచ్ ల వద్ద మధ్యాహ్నం 12 నుంచి సాయంకాలం 6 గంటల వరకు నేరుగా (ఆఫ్ లైన్)ఇసుకను పొందవచ్చునని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా మరియు భూగర్భ గనుల శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో ఇసుక సరఫరా విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ వినియోగదారులకు కావలసిన ఇసుక సరఫరాకు సంబంధించి ఆయా రీచ్ ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో రేపటి నుంచి బత్తలపల్లి మండలం సి.సి. రేవు మరియు ముదిగుబ్బ మండలం వద్ద ఉన్న పీ పి.సి రేవు పాయింట్ ల లో నేరుగా ఇసుకను బుకింగ్ చేసుకో వచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇసుక కావలసిన వినియోగదారులు తమ ఆధార్ కార్డుతో రీచ్ లు ఉన్న ప్రాంతానికి వెళ్లి వారి మొబైల్ నెంబరు మరియు భవన నిర్మాణపు పనుల వివరాలు తెలియజేసి తమకు కావలసిన ఇసుకను అక్కడే బుకింగ్ చేసుకొని పొందవచ్చునని తెలిపారు. అందువలన ఇసుక అవసరము ఉన్న వినియోగదారులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

త్వరలోనే అభివృద్ధి పనులు చేస్తున్నాం-ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: నెల రోజుల్లోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 4 పంచాయతీల పరిధిలో మూడు కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని.. అసలైన పల్లె పండుగ అంటే ఇదేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాజీవ్ కాలనీ పంచాయతీలో జరిగిన పల్లె పండుగ వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కలాం చిత్రపటానికి కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ కాలనీలో చేపట్టిన పనుల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేనివిధంగా అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే పెద్ద ఎత్తున గ్రామాలకు నిధులు విడుదల చేసి.. ఒక పండుగ వాతావరణం తీసుకొచ్చిందన్నారు. ఇందులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాత్ర ఎక్కువగా ఉందని ఆయన అన్నారు. రాజీవ్ కాలనీ పంచాయతీలో మాత్రమే 70 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. 11 పనులు చేపట్టగా ఇప్పటికే రెండు పనులు పూర్తి చేశామన్నారు. త్వరలోనే వాటన్నింటినీ పూర్తి చేసే మరో కోటి రూపాయలతో రాజీవ్ కాలనీలో సమస్యలు తీర్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు. ఒక రాజీవ్ కాలనీ పంచాయతీలోనే 43 లక్షల రూపాయలు.. ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయాన్నే పింఛన్ల రూపంలో అందిస్తున్నట్లు చెప్పారు. వచ్చే దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని కూడా చెప్పారు. రాజీవ్ కాలనీలో స్థలం అందుబాటులో ఉంటే ఇక్కడ కూడా ఒక అన్న క్యాంటీన్ ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా తమకు సమ ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్, ఎంపిపి గుజ్జల వరలక్ష్మి, రాజీవ్ కాలనీ సెక్రటరీ రాజీవ్ రావ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్ కుమార్, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు జయరాంరెడ్డి, రాజీవ్ కాలనీ పంచాయితీ కన్వీనర్ అంకె అశోక్ కుమార్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మాజీ కార్పొరేటర్ సరళ, తెలుగు మహిళ నాయకురాలు వడ్డే భవాని, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, దత్తాత్రేయ ఆలయం చైర్మన్ రాయల్ మధు, సర్పంచ్ ఆశాబి, ఎంపీటీసీలు రమిజాబి, ఆశాభి, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ హరికుమార్, లింగమయ్య స్వామి, ఆనందు, డిష్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రతి పల్లెలో ప్రజలకు సదుపాయాలు కల్పించి, ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సోమనాథ్‌గౌడ్, టీడీపీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కేసప్ప అన్నారు. మంగళవారం మండలంలోని గోవిందవాడ, దర్గా హొన్నూర్, కలవల్లి, బొల్లనగుడ్డం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా పాలకులు పల్లెలను పట్టించుకోకపోవడంతో కనీస సౌకర్యాలు క రవయ్యాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లెల ప్రగతికి పెద్ద పీట వేసిందని వారు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు వేమన్న ,ఆనంద్ ,టిడిపి నాయకులు వీఎల్ రామాంజనేయులు, ముక్కన్న ,నాగరాజు, కుమ్మరి వన్నూరప్ప ,రామస్వామి, బంగి లోకేష్, దేవేంద్రప్ప ,మునిస్వామి ,టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సీయూలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

విశాలాంధ్ర-అనంతపురం: అంతరిక్ష అనువర్తనాలు, వాతావరణ మార్పులకు వాటి ప్రభావాలు ప్రోత్సహించడానికి "ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశవిద్యాలయం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు జరుపుకుంది. వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ. కోరి, డీన్ ఆచార్య సి. షీలా రెడ్డి నేతృత్వంలో "వరల్డ్ స్పేస్ వీక్" కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పెయింటింగ్ పోటీలకు ప్రముఖ ఆచార్యులు వివిఎస్ రాజేంద్రప్రసాద్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. కార్యక్రమంలో భాగంగా, వాతావరణ మార్పుల నుండి సామాన్యులకు అంతరిక్షం మరియు దాని అప్లికేషన్‌లను ప్రచారం చేయడానికి విద్యార్థులకు, సిబ్బందికి "ది మార్టిన్" చలన చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. దీనితో పాటు క్విజ్, చిత్రకళ పోటీలు నిర్వహించారు. చివరి రోజు, ఇంటర్ డిసిప్లినరీ అధ్యాపక సభ్యులు మరియు వారి విద్యార్థుల బృందం స్థలం, వాతావరణ మార్పు మరియు పర్యావరణ వ్యవస్థపై చర్చించారు. డాక్టర్ మనోహర్ ఉష్ణోగ్రత పెరుగుదల నుండి ప్రపంచంలో మంచు కరిగే వరకు వాతావరణ మార్పులను పర్యవేక్షించడంలో అంతరిక్ష అనువర్తనాలను వివరించారు. పర్యావరణ విధానాలు, పారిశ్రామిక నిర్వహణ, ప్రజల అభిప్రాయాలు మరియు ఆర్థిక వృద్ధిపై దాని ప్రభావాన్ని రూపొందించడానికి రాజకీయ అభిప్రాయాలను వ్యక్త పరిచే అంశాల గురించి బృందం చర్చలు ప్రారంభించింది. పర్యావరణ దృక్పథం నుండి జీవనశైలిలోని వివిధ మార్పులను అర్థం చేసుకోవడంలో వ్యక్తిగత స్థాయిలో సహకారం అందించడం వంటి విలువైన అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మనోహర్ కుమార్ సివిఎస్ ఎస్ మరియు డాక్టర్ పి.సుమలత సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

ఘనంగా గ్యార్మినెల ప్రారంభోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా మంగళవారం గ్యార్మి నెల ప్రారంభోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.. ఉదయం నుండి యాడికి మండల కేంద్రంతో పాటు వేములపాడు గ్రామంలో మాబు సుబహాని దస్తగిరి స్వాముల వారి పూలషేరా మరియు జెండాలు మేళ తాళాలతో ఘనంగా ఊరేగింపు చేశారు. అనంతరం వేములపాడు గ్రామానికి చెందిన ముల్లా మహబూబ్బీ కుటుంబీకుల నుండి అందించిన వెండి దీపాలను భక్తిశ్రద్ధలతో వెలిగించి, గురువు సర్దార్ వలి హాఫిజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు, మత గురువు ప్రార్థిస్తూ అందరూ బాగుండాలని, వర్షం బాగా కురవాలని,ఈ సంవత్సరం పంటలు బాగా పండాలని అల్లాని వేడుకున్నారు... అలాగే గ్రామస్తులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, స్వామివారి దీపాలను దర్శించుకుని తమ తమ మొక్కుబడులను భక్తిశ్రద్ధలతో తీర్చుకున్నారు. అనంతరం వందలాది మంది భక్తులు అన్నదాన కార్యక్రమం లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి 50వేల విరాళం అందజేత

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని పులేరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురేష్ రెడ్డి పులేరు పంచాయతీలోని మరేడ్డిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి 50వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో నర్సిరెడ్డి, ప్రతాప్ సింగ్, వెంకటేష్, ఆంజనేయులు, వెంకటేష్, హరీష్, అనిల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. దేవాలయ నిర్మాణానికి 50వేల విరాళాన్ని అందించిన సురేష్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకోండలో మంగళవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి ఆర్టీసి బస్టాండు వద్ద అబ్దుల్ కలాం విగ్రహానికీ పూజమాలలు వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగ బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ మాట్లాడూతు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో అగ్రభాగాన నిలిపి ప్రపంచానికీ తన ఘనత చూపించి భారతదేశ గౌరవాన్ని పెంచిన మహనీయుడు కలాం అని,పేద ఇంటిలో పుట్టీన కూడా,కష్టపడితే సాధించలేదిని ఏది లేదు అంటు నిరూపించి,ఓ శాస్త్ర వేత్తగా,ఓ రాష్ట్రపతిగ ఉన్నత స్థాయికి ఎదిగి అందరికి స్ఫూర్తిగా నిలిచాలన్నారు,అదేవిధంగ ప్రతి విద్యార్థి ఓ అబ్దుల్ కలాం అవ్వాలనీ,ప్రతి యువత అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య బృందం నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ లో విన్నర్ రన్నర్‌కు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని గుడ్డదహళ్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు దసరా పండుగ సందర్భంగా శ్రీ అభయ వీరాంజనేయ స్వామి క్రికెట్ అసోసియేషన్స్ గుడ్డదహళ్లి వారు మూడు రోజుల పాటు టోర్నమెంట్ నిర్వహించారు విన్నర్ గా గుడ్డదహళ్లి టీం నిలిచింది రన్నర్ గా ఎస్ రాయపురం టీం నిలిచింది. ఈ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మద్దె గౌడ్,రాజ గౌడ్ టీచర్ దేవరాజ్ ఎస్ రవికుమార్ దళిత నాయకుడు మూర్తి చేతుల మీదుగా విన్నర్ కు రూ.15 వేలు, రన్నర్‌కు రూ.8 వేలు అందజేశారు. ఆర్గనైజేషన్ మధు ప్రవీణ్ నరసయ్య ఎం రాజు, కే మధు, టి మంజునాథ్, గజేంద్ర పాల్గొన్నారు. టోర్నమెంట్ నిర్వహించిన మూడు రోజులపాటు రాజాగౌడ్ భోజనం వసతి కల్పించారు. వారికి క్రికెట్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పల్లె పండుగ లో ప్రధానమంత్రి ఫోటో ఉండాల్సిందే

విశాలాంధ్ర-పామిడి: ప్రతి పల్లెల గ్రామంలో ప్రభుత్వ అధికారులు చేపడుతున్న పల్లె పండుగ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఫోటో కచ్చితంగా ఉండాలి అని బిజెపి నాయకులు అంజి నాయక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి అధికార భాగస్వామి ప్రభుత్వంలో ఉన్నాము. ప్రతి పల్లెలకు గ్రామాలకు వస్తున్నటువంటి నిధులు అన్ని కూడా కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్నవే ప్రజలు ఈవిషయాన్ని గమనించాలన్నారు.

భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని వైద్యశాఖ ముందస్తు చర్యలు

విశాలాంధ్ర-ఉరవకొండ: భారీ వర్షాలును దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి అంటూ వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు వైద్య ఆరోగ్యశాఖ ముందస్తు చర్యలు చేపట్టినట్లు డివిజనల్ మలేరియా అధికారికోదండ రామి రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవి ప్రసాద్ అధ్యక్షతన మండలంలోని గ్రామ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మరియు డివిజనల్ మలేరియా అధికారి మాట్లాడుతూ భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ప్రజలకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ కార్యదర్శులు వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని విష జ్వరాలు వంటి వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో..

విశాలాంధ్ర-కణేకల్లు: పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాయదుర్గం ఆధ్వర్యంలో కొత్తపల్లిలో పొలం పిలుస్తోందినిర్వహించారు. ఏడిఏ మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో కోతలు చేయరాదన్నారు. తీవ్ర తూఫానికి పంటదెబ్బ తిన్నట్లుగా గుర్తిస్తే నీటిలో కరిగే 13:0:45 అనే మందు ను 5 గ్రాములు ఒక లీటర్ నీటికీ లేదా మల్టీకే నీటిలో కరిగే (19-19-19) 610 గ్రాములు ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేసుకోవాలి.

రూ.34.80లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని గాండ్లపర్తి గ్రామంలో రూ.34.80లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని వెలుగు ఏపీఎం సునీత అన్నారు. వల్లె పండుగ కార్యక్రమాన్ని మంగళవారం గాండ్లపర్తి గ్రామంలో సర్పంచ్ బోయ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ఏపీఓ సావిత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలను అభివృద్ధికి చేయడానికి వండ్ల తోటలు, ఇతర ఐదు పనులకు రూ. 34.80 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం సునీత, పంచాయతీ కార్యదర్శి అరుణ, మురళి, నాయకులు గోళ్ల నారాయణస్వామి, గోళ్ల నరేంద్ర, శివయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ అనంతనేని అశ్విని, డీలర్ నర్సింహులు తదితరులు ఉన్నారు.